
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

శనివారం 17 ఫిబ్రవరి 2024

## జిల్లా అధికారులతో...
# సమీక్ష సమావేశం





సంగారెడ్డి మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి. వల్లూరి క్రాంతి ఐ.ఎ.యస్., జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికలకు అధికారులందరు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వాహనే లక్ష్యంగా.., 100 శాతం పోలింగ్ నమోదు అయ్యేలా అధికారులందరు కృషి చేయాలని సూచించారు. 5 పార్లమెంట్ స్థానాలకు సంబంధించి జిల్లాలో పోలింగ్ జరగనుందని, వివిధ శాఖలకు చెందిన అధికారులకు వర్క్ అసైన్ చేస్తూ, తమకు కేటాయించిన వర్క్ ను సమర్ధవంతంగా నిర్వహించినప్పుడే ఎన్నికల ప్రక్రియా సాఫీగా సాగుతుందని అన్నారు. గత ఎన్నికలలో ఎదురైన సమస్యల పట్ల దృష్టి సారించి, వాటిని అధిగమించాలని సూచించారు.

వివరాలు 2లో

## సీఎంఆర్ పూర్తి చేయకపోతే..
# చర్యలు తప్పవు..!

- మిల్లర్లు అలసత్వాన్ని తీవ్రంగా పరిగణిస్తాము
- సీఎంఆర్ కు ఫిబ్రవరి 29 చివరి తేదీ
- గడువు లోపు సీఎంఆర్ కు పూర్తి చేయాలి
- రైస్ మిల్లర్లకు తేల్చి చెప్పిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.






మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలో అధిక శాతం సీ ఎం ఆర్ పెండింగ్ వున్నా మిల్లుల యజమాన్యలతో మిల్లుల వారీగా శుక్రవారం ఐడిఓసి లోని విడియో సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గడువు ఫిబ్రవరి 29 వరకు అవకాశం ఇచ్చిందని , అప్పటి లోగా బియ్యం పెట్టని మిల్లుల యజమానులపై ఆర్ ఆర్ యాక్ట్ క్రింద స్థిర చర ఆస్తులు జప్తు చేయడమే కాకుండా , క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు .నెలలు గడుస్తున్నా మిల్లర్లు అలసత్వాన్ని తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు .

వివరాలు 2లో

# సూర్యునికి
# ఘన నమస్కారాలు

- యోగ సాధకులకు సర్టిఫికేట్ ల ప్రదానం.
- ఆరోగ్య సమాజాన్ని నిర్మించాలి.
- . ఆసుపత్రులకు , రోగాలకు దూరంగా ఉండాలి.
- యోగ సాధనను జీవితంలో భాగం చేసుకోవాలి.



వివరాలు 2లో

## పర్యావరణ పరిరక్షణ
# ప్రతి ఒక్కరి బాధ్యత

### గీతం అంతర్జాతీయ సదస్సులో స్పష్టీకరించిన వక్తలు

## ఘనంగా ప్రారంభోత్సవం










పటాన్ చెరు మేజర్ న్యూస్ ; పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరికీ బాధ్యత ఉంటుందని, అందరూ తమవంతు సామాజిక బాధ్యతగా పర్యావరణ హిత చర్యలు చేపట్టాలని వక్తలు సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ లోని అకౌంటింగ్ విభాగం ఆధ్వర్యంలోపర్యావరణ, సామాజిక, పాలనలో సమకాలీన సమస్యలుస్తో) అనే అంశంపై శుక్రవారం రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును జ్యోతి ప్రజ్వలతో ఘనంగా ప్రారంభించారు. అంతర్జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఐఎస్ఓసీ), నాబార్డుల సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా నాబార్డు జనరల్ మేనేజర్ పీ.టీ.ఉష, అరబిందో ఫార్మా సలహాదారు డాక్టర్ జేవీఎన్ రెడ్డిలు పాల్గొనగా, ఐఎస్ఓసీ కార్యనిర్వాహక డైరెక్టర్ తెరసా జాకబ్స్ కీలకోపన్యాసం చేశారు. ఈఎస్జీ సమకాలీన స్వభావాన్ని, స్థిరమైన అభివృద్ధిని సాధించడంలో ప్రపంచ వ్యాప్తంగా ఎదుర్కొంటున్న సవాళ్లను ఉష ప్రస్తావించడంతో పాటు గ్రామీణ ప్రాంతాలు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల

వివరాలు 2లో

# జిల్లా అధికారులతో...
# సమీక్ష సమావేశం




మొదటిపేజీ తరువాయి...

ప్రతి సెంటర్ నందు వీల్ చైర్, అవసరాన్ని బట్టి బ్రెయిలీ బాలెట్ పేపర్స్ అందుబాటులో ఉండే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 9 చెక్ పోస్ట్ లు ఉన్నాయని, అవసరాన్ని బట్టి మరిన్ని చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేస్తామని అన్నారు. జిల్లా నలుమూలల సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, అక్రమ డబ్బు, మద్యం రావాణాను నివారించడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలందరు ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి ఉండాలని, ఎవరు కూడా ఇతర పార్టీలను గాని వ్యక్తులను గాని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయరాదని అన్నారు. జిల్లా ప్రజలు ప్రలోభాలకు గురికాకుండా తమ యొక్క విలువైన ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు. ఎవరైనా ఎన్నికలకు సంబంధించి తప్పుడు సమాచారన్ని సోషల్ మీడియాలో గ్రూప్ లలో పోస్ట్ చేసినటలైతే ఎలక్షన్ నియమాల్ని ఉల్లంగించినట్లు అవుతుంది. కావున ఎవరు కూడా అబద్ధపు ప్రచారాలు చేయవద్దని, సోషల్ మీడియాలో ఫార్వర్డ్ మెసేజ్ల పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. ఏదైనా తప్పుడు సమాచారాలు గ్రూపులలో స్ప్రెడ్ అయినట్లయితే ఆ గ్రూపుల యొక్క అడ్మిన్ లపై చట్టరిత్యా కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

ఈ సమీక్ష సమావేశంలో అదనపు.కలెక్టర్ చంద్రశేఖర్, కామరెడ్డి అదనపు.కలెక్టర్ మనుచౌదరి, అదనపు.ఎస్పి సంజీవ రావ్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ పూర్తి చేయకపోతే..
# చర్యలు తప్పవు..!

మొదటిపేజీ తరువాయి...



సీఎంఆర్ కేటాయింపులపై కూలంకషంగా చర్చించారు. రైతుల నుండి ప్రభుత్వ పరంగా కొనుగోలు చేసి సమకూర్చిన ధాన్యాన్ని వేగవంతంగా మిల్లింగ్ జరుపుతూ ఈ నెలాఖరు లోగా నిర్దేశిత కోటాకు అనుగుణంగా కస్టమ్ మిల్లింగ్ రైస్ నిల్వలను భారత ఆహార సంస్థకు చేరవేయాలని రైస్ మిల్లర్లకు సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యానికి తావు కల్పిస్తూ, నిబంధనలను ఉల్లంఘించే రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు కూడా వెనుకాడబోమని కరాఖండీగా తేల్చిచెప్పారు. సీఎంఆర్ కేటాయింపుల్లో జాప్యాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నందున, ఇకపై మిల్లర్ల అలసత్వాన్ని తాము ఎంత మాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. జిల్లాలోని రైస్ మిల్లులలో సీ.ఎం.ఆర్ కేటాయింపుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే ధాన్యాన్ని కొనుగోలు చేసి అయినా నిర్ణీత గడువులోపు లక్ష్యానికి అనుగుణంగా సీఎంఆర్ డెలివరీ చేయాలని మిల్లర్లకు తేల్చి చెప్పారు. జిల్లా వ్యాప్తంగా గల అన్ని రైస్ మిల్లులలో తప్పనిసరిగా పూర్తి స్థాయి సామర్థ్యానికి అనుగుణంగా కస్టమ్ రైస్ మిల్లింగ్ జరుపుతూ, ఈ నెలాఖరు లోపు ఎఫ్ సీ ఐ కి నిల్వలు చేరవేయాలని గడువు విధించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రమేష్ , సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ , డి సి ఎస్ ఓ బ్రహ్మారావు , రైస్ మిల్లర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని శ్రీ వైకుంఠాపురం దేవాలయంలో రథసప్తమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని దేవాలయ పురవీధుల మీదుగా ఊరేగించారు. భక్తులు జై శ్రీమన్నారాయణ అంటూ నామస్మరణ చేస్తూ ముందుకు సాగారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను జరిపించారు.

**వైకుంఠాపురంలో చక్ర స్నానోత్సవం... దామోదర్ పద్మనీరెడ్డి..**

సంగారెడ్డి పట్టణంలోని శ్రీ వైకుంఠాపురం దేవాలయ 11వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు శుక్రవారంతో ఘనంగా ముగిసాయి. చివరి రోజు దేవాలయ ఆవరణలోని పుష్కరిణి లో వెంకటేశ్వర స్వామికి చక్రస్నానోత్సవాన్ని నిర్వహించారు. దేవాలయ అర్చకులు వరదాచార్యులు వేదమంత్రాలతో కార్యక్రమాన్ని జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని తిలకించారు.



## పర్యావరణ పరిరక్షణ
# ప్రతి ఒక్కరి బాధ్యత

**గీతం అంతర్జాతీయ సదస్సులో స్పష్టీకరించిన వక్తలు**

## ఘనంగా ప్రారంభోత్సవం




మొదటిపేజీ తరువాయి... స్వయం సమృద్ధి కోసం నాబార్డు చేపడుతున్న పలు పథకాలను ఆమె ఏకరువు పెట్టారు. ఈఎస్జీపై తన ఆలోచనలను జేడీఎస్ రెడ్డి సదస్యులతో పంచుకోవడంతో పాటు అన్ని పరిశ్రమలలో సుస్థిరత యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. అరబిందో ఫార్మా పరిశ్రమలో చేపడుతున్న పర్యావరణ హిత కార్యక్రమాలు, సౌర విద్యుత్ వినియోగం వంటి పలు అంశాలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ప్రతి ఒక్కరూ ప్రాకృతిక వనరులను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారని, ఈ భూమిని కాపాడుకోవడానికి అంతా తమవంతు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈఎస్జీలో వ్యక్తిగత బాధ్యత, పాలనా సూత్రాల శక్తిని తనదైన శైలిలో తెరెసా జాకబ్స్ వివరించారు. ప్రతి పౌరుడూ తన సామాజిక బాధ్యతలో భాగంగా పర్యావరణ హిత కార్యకలాపాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ వ్యూహాలు, పెట్టుబడి నిర్ణయాలు, సామాజిక పురోగతిలో ఈఎస్జీకి పెరుగుతున్న ప్రాముఖ్యత లను గీతం బీ-స్కూల్ ఇన్చార్జి డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా నొక్కి చెప్పారు. ఈ రంగంలోని సవాళ్లు, అవకాశాలపై అర్థవంతమైన చర్చ, విభిన్న దృక్కోణాలను ఆవిష్కరించడం కోసం ఈ వేదికను ఏర్పాటు చేసినట్టు ఆమె తెలిపారు.

ఈ రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వాహకుడు డాక్టర్ జీఆర్కె ప్రసాద్ వందన సమర్పణతో ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసింది. శనివారం వరకు కొనసాగనున్న ఈ సదస్సులో భాగంగా, ఈఎస్జీపై చర్చాగోష్ఠులు, నిపుణులతో ప్రసంగాలను కూడా నిర్వహిస్తున్నారు.

# సూర్యునికి
## ఘన నమస్కారాలు



మొదటిపేజీ తరువాయి...

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : చల్లని ఉదయం ... జలసవ్వడులు....లేలేత వెచ్చని ఆదిత్య కిరణాల మధ్య సూర్య దేవునికి సామూహిక సూర్య నమస్కారాలతో స్వాగతాలు పలికిన దృశ్యాలు శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలోని కోమటి చెరువు పై ఆవిష్కృతమైనాయి . రథసప్తమి పర్వదినం పురస్కరించుకొని వ్యాస మహర్షి యోగ సొసైటీ , సిద్దిపేట యోగా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు వైభవంగా జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి పిల్లలు , పెద్దలు ఈ ఉత్సవంలో పాల్గొని వికసిస్తున్న సూర్యునికి సామూహికంగా నమస్కారాల తో అంజలి ఘటించారు. ప్రముఖ యోగ గురువులు తోట సతీష్ , సంధ్యల ఆధ్వర్యంలో ముందుగా సూర్య శ్లోకాలతో లయబద్ధంగా సూర్య నమస్కారాలను చేయించారు. రథసప్తమి వేడుకలు పురస్కరించుకొని 21 రోజులు సూర్యనమస్కారాలు చాలెంజ్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు పాల్గొన్న యోగ సాధకులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి సూర్య నమస్కారాల పోటీలో 1001 సూర్య నమస్కారాలు చేసిన వినయ్ , 762 సూర్య నమస్కారాలు చేసి విజేతలుగా నిలిచిన వేణు, సురేష్ 696, ఉమామహేశ్వరి 494 సూర్య నమస్కారాలు చేశారు వారిని సన్మానించారు. ఆరోగ్య సమాజాన్ని నిర్మిద్దాం. ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించిన సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్ , వ్యాస మహర్షి యోగ సొసైటీ అధ్యక్షుడు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి , సంఘ ప్రతినిధులు కే .అంజయ్య , ప్రోగ్రాం కన్వీనర్ రాజమల్లయ్య , కో కన్వీనర్ లింగమూర్తి, యూ టి ఎం ఏ రాష్ట్ర అధ్యక్షురాలు విజయ , ట్రేస్మా రాష్ట కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో యోగ విద్య అద్భుతమని ఇందులో సూర్య నమస్కారాలు శ్రేష్టమైన వని చెప్పారు .ఆరోగ్యమైన సమాజాన్ని నిర్మించడానికి సూర్య నమస్కారాలు చక్కగా పనిచేస్తాయని తెలిపారు .ఆసుపత్రులకు, రోగాలకు దూరంగా ఉండాలని కోరుకునేవారు యోగ సాధనను జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యోగ గురువు తోట సతీష్ మాట్లాడుతూ విశిష్టమైన రథసప్తమి వేడుకలను ఆన్లైన్ ద్వారా అమెరికా , ఐర్లాండ్ లోకూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.భారత్ స్వాభి మాన్ పతంజలి సమితి జిల్లా అధ్యక్షులు రంగాచారి మాట్లాడుతూ యోగ విద్యను మరింత విస్తరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ వడ్లకొండ సాయి, పూర్ణిమ ఎల్లం యాదవ్ , పతంజలి పట్టణ అధ్యక్షులు యోగా శిక్షకులు శివ శ్రీనివాస్ ,టి పీ యూ ఎస్ జిల్లా అధ్యక్షులు గూడెం రఘువర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సింగోజి జనార్ధన్, శ్రీనాథ్ రెడ్డి ,వంగ నర్సిరెడ్డి, సిరి చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు. సాయి లు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు

-సదాశివపేటలో భారీ ర్యాలీ

-ర్యాలీలో పాల్గొన్న చింత సాయినాథ్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంత్ సేవాలాల్ మహరాజ్ ను లంబాడీలు తమ ఆరాధ్యదైవంగా భావిస్తారు. గురువారం సదాశివపేట పట్టణంలో మద్దికుంట తంగడపల్లి బంజారా యూత్ అధ్వర్యంలో సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి వేడుకలు నిర్వహించారు. పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. గాంధీచౌక్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనులకు మంచి మార్గం చూపి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహరాజ్ అని అన్నారు. హిందూ ధర్మంలోని గొప్పతనాన్ని తెలియజేసేందుకే ఆయన జన్మించారని చెబుతారు. లోభడ తన గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప నాయకుడన్నారు. మహాత్మాగాంధీ అహింసా సూత్రాన్ని అందరికీ తెలిసేలా చర్యలు తీసుకున్నారని కొనియాడారు. సేవాలాల్ మహరాజ్ ఇతర కులాలకు ఆదర్శంగా నిలిచారు. ఆయన ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా రాంజీనాయక్ తండాలో 1739లో జన్మించారు. జంతు ఎలుగుబంట్ల కొత్త నమ్మకాలకు తాను వ్యతిరేకమని సేవాలాల్ మహరాజ్ పేర్కొన్నారు. బ్రిటీష్ కాలంలో బంజారాలు వివిధ రాజ్యాలకు యుద్ధ సామాగ్రిని అందజేస్తూ సంచార జీవనం సాగించేవారన్నారు. బంజారాలు మంచి మార్గంలో అవతరించినట్లు చరిత్ర చెబుతుందన్నారు. అనంతరం బీఆర్ ఎస్ పార్టీ యువనేత చింత సాయినాథ్ మాట్లాడుతూ బంజారా జాతిని సన్మార్గంలో నడిపించి దేశంలోని 10 కోట్ల మంది ప్రజల ఆరాధ్యదైవంగా నిలిచారన్నారు. తన బోధనలో హిందూ ధర్మ ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడుల నిరోధం ప్రధానాంశాలు అని తెలిపారు. సంత్ సేవాలాల్ మహిమలు గొప్పవని అన్నారు. మనిషిని శ్రీగా మార్చడం, 10000 మందికి క్షణాల్లో అన్నం పెట్టడం, చాలా రోజుల తర్వాత మనిషిని బతికించడం, విషాన్ని తీపిగా మార్చడం, ఉధృతంగా ప్రవహించే నదిని ఆపడం, తన ప్రజలను నదులుగా మార్చడం వంటి మహిమలు సేవాలాల్ మహరాజ్ అన్నారు. లంబాడీల అభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీలు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ నాయకులు చీల మల్లన్న మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీదర్ రెడ్డి పట్నం సుభాష్ ముని పల్లి సత్యనారాయణ రాయపాడు రమేష్ శ్రీనివాస్ రవి పంతులు రమేష్ నాయక్ బీఆర్ ఎస్ పార్టీ నాయకులు సేవాలాల్ మహరాజ్ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఆవరణలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సూర్య నమస్కార యజ్ఞం జరిపించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానాచార్యులు మోతుకు నరేష్ కుమార్ మాట్లాడుతూ అత్యధిక సూర్య నమస్కారాలు చేసి విద్యార్థులు పబ్బోజు శివాజీ (5వ తరగతి)ప్రథమ స్థానంలోనూ, ఏళ్ల నిహాంత్(2వ తరగతి) ద్వితీయ స్థానంలో , కొత్త శ్రీమణి(7వ తరగతి) తృతీయ స్థానంలోనూ నిలిచారని అన్నారు. ప్రతినిత్యము సూర్య నమస్కారాలు చేయడం వలన సూర్యుని యొక్క అనుగ్రహం కలిగి మానవ శరీరానికి డి విటమిన్ పుష్కలంగా లభించి పూర్తి ఆరోగ్యంగా ఉండగలుగుతారని తెలిపారు. ప్రతినిత్యము సూర్య నమస్కారాలు మంత్ర సహిత సూర్య నమస్కారాలు చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆచార్యుల బృందం మరియు పాల్గొన్నారు.



# బొల్లారం పురపాలక సంఘం కి ట్రాక్టర్ బహుకరించిన అమెజాన్ పరిశ్రమ

కాంగ్రెస్ కౌన్సిలర్ పి.సంతోష లక్ష్మారెడ్డి చొరవతో సదుపాయం




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘంలో వివిధ అవసరాల నిమిత్తం అమెజాన్ పరిశ్రమ ట్రాక్టర్ ను తమ సొంత నిధులతో సమకూర్చింది.బొల్లారం 15వ వార్డు పురపాలక సంఘం కౌన్సిలర్ పి.సంతోష లక్ష్మారెడ్డి పరిశ్రమ యాజమాన్యంతో సంప్రదించి పురపాలక సంఘం పరిధిలో పలు అవసరాలకోసం ట్రాక్టర్ కావాలని ప్రతిపాదించారు. దీంతో అమెజాన్ పరిశ్రమ యాజమాన్యం సుమారు ఎనిమిది లక్షల రూపాయలు వెచ్చించి ట్రాక్టర్ ను మున్సిపాలిటీకి అందించారు.శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో పరిశ్రమ ఎండి శివ రావు, పరిశ్రమ ప్రతినిది బి శేఖర్ లు పురపాలక సంఘం చైర్మన్ కొలన్ రోజాబాల్ రెడ్డి,పి.సంతోష లక్ష్మారెడ్డి లకు అందించారు.ఈ కార్యక్రమంలో బొల్లారం ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనందరావు,జనెక్స్ పరిశ్రమ ప్రతినిది రాయుడు, పరిశ్రమ సిబ్బంది, పురపాలక సంఘం మేనేజర్ నిర్మల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులను ఆదుకోవాలి

ఆటో యూనియన్ అధ్యక్షుడు వి.వేణుపాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:ఆటో కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలని ఆటో యూనియన్ అధ్యక్షుడు,బొల్లారం కౌన్సిలర్ వి.వేణు పాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం గాంధీ బొమ్మ సెంటర్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం చేయడంతో ఆటో కార్మికులకు పూటగడవని పరిస్థితిలలో ఉంటూ చాలా ఇబ్బందులు పడుతున్నారని,ఈ ఎం ఐ లు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు కల్పించడం తాము వ్యతిరేకం కాదని అయితే ఇదే సందర్భంలో ఆటో కార్మికులను కూడా ఆదుకోవాలని ఢిల్లీ, ముంబై తరహా ఎలక్ట్రికల్ ఆటోలను ప్రభుత్వమే మంజూరు చేసి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సై కృష్ణారెడ్డిని కలిసిన రెడ్డి జేఏసీ నాయకులు....

బెజ్జంకి, సూర్యన్యూస్: బెజ్జంకి పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జే.కృష్ణారెడ్డిని గురువారం రెడ్డి జేఏసీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో రెడ్డి జేఏసీ మండలాధ్యక్షుడు ముక్కీస తిరుపతి రెడ్డి,రెడ్డి జేఏసీ నాయకులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, మిట్టపెల్లి చెన్నారెడ్డి,రాంరెడ్డి, రాజా మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్త కుటుంబానికి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

కల్హేర్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండలం మాసాన్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ అధ్యక్షులు నగేష్ తల్లి నిన్న మరణించిన విషయం తెలుసుకొని శుక్రవారం వారి స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించి ధైర్యాన్ని ఇస్తున్న మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితో పాటు జడ్పీటీసి నరసింహారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రాంసింగ్ మాజీ ఆత్మ చైర్మన్ దిలీప్ మాజీ సర్పంచ్ హనుమాన్లు వార్డ్ సభ్యులు పోచయ్య నాయకులు దుర్గయ్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులకు మంచి ఫలితాలు ఇస్తున్న రాగిజావా-బెల్లం మరియు విద్యార్థులకు హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు.

## -మండల విద్యాధికారి డి అంజయ్య



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం నందికంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 94 మంది విద్యార్థులకు ఆర్.బి.ఎస్.కె వారు రక్తపరీక్ష నిర్వహించారని మండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు. అనీమియా ముక్త్ తెలంగాణా కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులందరికీ హిమోగ్లోబిన్ రక్త (హెచ్.బి) పరీక్ష నిర్వహించి, విద్యార్థులకు తగిన సూచనలు ఐరన్ మాత్రలు ఇవ్వడం జరిగిందన్నారు. 94 మంది విద్యార్థులలో హెచ్.బి 12 కంటే ఎక్కువ 31 మంది విద్యార్థులకు, 8 నుండి 12 హెచ్.బి 57 మంది విద్యార్థులకు,

8 నుండి 6 హెచ్.బి 6 మంది విద్యార్థులకు రిపోర్టు వచ్చిందన్నారు. 8 నుండి 12 హెచ్.బి వచ్చిన విద్యార్థులకు ఒకటి చొప్పున ఐరన్ మాత్రలు, 8 నుండి 6 హెచ్.బి వచ్చిన విద్యార్థులకు రెండు ఐరన్ మాత్రలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు.

### మంచి ఫలితాలు ఇస్తున్న రాగిజావా-బెల్లం

గత ఆగస్టు నుండి రాష్ట్ర విద్యాశాఖ,శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు వారు విద్యార్థులందరికీ రాగిజావ-బెల్లం రోజు ఇవ్వడం వల్ల విద్యార్థులకు అనీమియా రాకుండా హెచ్.బీ బాగా పెరిగింది.

6 నుండి 8 హెచ్.బి ఉన్న విద్యార్థులు నల్లబెల్లము, నువ్వులు, ఖర్జూర పండ్లు, కిస్ మిస్ లు,మునగ ఆకు, పాలకూర,తోటకూర, బచ్చలికూర బాగా తీసుకోవాలి అని వైద్యులు తెలిపారు. విద్యార్థులు టీ, కాఫీ, కూల్ డ్రింక్స్ త్రాగరాదని, నిమ్మరసం బాగా త్రాగాలి దీనితో రక్తం ఎక్కువ తయారవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఎస్.కే డాక్టర్ గౌరీశంకర్,సంయుక్త,వరలక్ష్మి బృందం, ఉపాధ్యాయులు సిఆర్పిలు రాజేశ్వర్ ఝాన్సీరాణి లుపాల్గొన్నారు.

# కబడ్డీ పోటీలో ప్రతిభ చాటి

- మండల స్థాయి కబడ్డీ పోటీలో ప్రతిభ చాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన బొల్లారం పబ్లిక్ స్కూల్ విద్యార్థిని ప్రీతి యాదవ్
- విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుంది
- విద్యార్థినిని అభినందించి 5,000 రూపాయలు ప్రోత్సాహక బహుమానంగా అందజేసిన వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి
- రాష్ట్ర స్థాయికి ఎంపికైతే స్పాన్సర్ షిప్ చేస్తానని హామీ



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని బొల్లారం పబ్లిక్ స్కూల్ లొ తొమ్మిదవ తరగతి విద్యార్థిని ప్రీతియాదవ్ మండల స్థాయి కబడ్డీ పోటీలలో తనలోని ప్రతిభను కనబరుస్తూ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన శుభసందర్భాన్ని పురస్కరించుకొని సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ నేత బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా విద్యార్థినిని ఘనంగా సత్కరించి ప్రోత్సాహక బహుమతిగా 5,000 రూపాయలు ఇవ్వడం జరిగింది. జిల్లా కు మంచి పేరు తేవాలని కోరారు.కోచ్ విజయ్ రాజ ను కూడా ఆయన సన్మానించారు.గతంలో మాదిరిగా ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఆటల పోటీలను మున్సిపల్ పరిధిలోని అన్నీ పాఠశాలలకు నిర్వహించిన విధంగానే 2024-2025 విద్యాసంవత్సరానికి మొదలుకొని భవిష్యత్తులో ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కంచర్ల ప్రభు కుమార్ ,ఉదయ్ భాస్కర్ రెడ్డి ,బీసీ సెల్ అధ్యక్షులు కాటూరం శ్రీనివాస్ ,కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి ,అయ్యుబ్ ,టీచర్లు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి మతోన్మాద,కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త సమ్మె...

## దుబ్బాకలో బారి ర్యాలీ, అనంతరం సభ




దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక లో దేశవ్యాప్త సమ్మె.బిజెపి మతోన్మాద, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ లో బాగంగా దుబ్బాకలో గాంధీ విగ్రహం నుండి బారి ర్యాలీ నిర్వహించి ఐలమ్మ విగ్రహం ముందు కొంపెల్లి భాస్కర్ అధ్యక్షతన సభ నిర్వహించారు.అనంతరం సి ఐ యు జిల్లా కోశాధికారి జి. భాస్కర్ మాట్లాడుతూ బిజెపి కార్పొరేట్, మతోన్మాద, కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలతో పరిపాలిస్తున్నదని విమర్శించారు.దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలు,సహజ వనరులను బిజేపీ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తున్నదని వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వరంగ సంస్థల్లో 100 శాతం వాటాలు తెగనమ్ముతున్నదని విమర్శించారు.నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ (ఎన్ఎంపి) పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రైవేటీకరిస్తున్నదని ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్, పెన్షన్ నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్,మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతు కార్మికులను మోసం చేస్తోందని,మండిపడ్డారు.సింగరేణిలోని 4 బొగ్గు గనులను వేలం వేయడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నది.కార్మికులు, మధ్యతరగతి ప్రజల్లో అత్యధికులు పాలసీదార్లుగా వున్న ఎల్ఐసి వాటాలను అమ్మేందుకు తెగబడిందనీ కార్పొరేట్లకు లక్షల కోట్లు మాఫీ చేస్తూ,ఎగ్గొట్టిన రుణాలతో ప్రభుత్వరంగ బ్యాంకులను నిర్వీర్యం చేస్తూ,ఈ విధానాలు ఉద్యోగుల భద్రతతో పాటు దేశ ఆర్థిక స్వావలంబనకే ముప్పు తెస్తున్నాయని మండి పడ్డారు.అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తెచ్చి,కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందని అన్నారు. సమ్మె హక్కును కాలరాస్తు, పిఎఫ్, ఇఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తున్నది. తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తున్నది. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీకి గురి చేస్తున్నదని.కనీస వేతనం నెలకు రూ.26,000/-లు నిర్ణయించేందుకు బిజెపి ప్రభుత్వం అంగీకరించటం లేదని,కోట్లాది మంది కార్మికులకు వర్తించే ఇపిఎస్ పెన్షన్ నెలకు రూ.10,000/-లకు పెంపు, సిపిఎస్ను రద్దు చేసి, పాత పెన్షన్ (ఓపిఎస్)ను పునరుద్ధరణను వ్యతిరేకిస్తున్నదని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వోద్యోగులకు 8వ పే కమిషన్ను నియమించకుండా జాప్యం చేస్తున్నదని అన్నారు. కార్మికులకు కనీస వేతనం 26000/- నిర్ణయించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ భద్రత కల్పించి కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు వ్యతిరేకమైన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, విద్యుత ప్రైవేటీకణ విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికులందరికీ రిటైర్మెంట్ కనీస పెన్షన్ 10000 రూ, లుగా ఉండాలని డిమాండ్ చేశారు. దేశంలోఎన్నడు లేనివిధంగా నిరుద్యోగ రేటు 45 శాతానికి పెరిగిందని కేంద్ర బిజేపీ ప్రభుత్వ అసమర్థ విధానానికి నిదర్శనం అన్నారు.ఈ ఒక్కరోజు సమ్మె కేంద్ర బిజెపి ప్రభుత్వానికి హెచ్చరిక మాత్రమే అని రాబోవు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా దేశవ్యాప్తంగా బిజెపి మతతత్వ విధానాన్ని ఓడించేందుకే కార్మికులు,రైతులు, వ్యవసాయ కార్మికులు, బ్యాంక్ ఎల్ ఐ సి ఉద్యోగులు దేశ ప్రజలందరూ ఐక్యమవుతున్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు రంగయ్య,నాయకులు దీకొండ శ్రీనివాస్, సి ఐ టి యు నాయకులు ఎల్లయ్య,లక్ష్మి,వసంత, ప్రవీణ, భాగ్యలక్ష్మి,మంజుల, విజయ, భులక్ష్మి, శ్యామల,శంకర్, శ్రీనివాస్, సాదిక్, రాములు,బత్తుల రాజు, మెరుగు రాజు,కృష్ణాహరి, వివిద రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

## – హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్ – కోహెడ ఎస్సై తిరుపతి



కోహెడ సూర్య మేజర్ న్యూస్: మండల పరిధిలోని మోయతుమ్మెద వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు ఈరోజు ఉదయం సిబ్బందితో యుక్తంగా ఆకస్మికంగా దాడులు నిర్వహించడం జరిగింది.ఇట్టి దాడుల్లో తంగళ్లపల్లి గ్రామానికి చెందిన చొప్పరి సంపత్ ,చొప్పరి లింగం,చొప్పరి శ్రీకాంత్ బిగుళ్ల నరేష్ అనువారు తంగళ్లపల్లి గ్రామ మోయతుమ్మెద వాగు నుండి 4 ట్రాక్టర్లలో ఇసుకను అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ పట్టుబడటం జరిగింది.వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి ,అట్టి నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగింది.గౌరవ సిద్దిపేట పోలీస్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణాపై నిఘా ఉంచామని,ఎవరైతే అక్రమ రవాణాకు పాల్పడుతున్నారో వారిపై కేసులు నమోదు చేసి ,అట్టి వాహనాలను సీజ్ చేసి చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# మోడీ విధానాలపై ఆగ్రహం

- అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన, రాస్తారోకో..
- కార్మిక సంఘాల నాయకుల పిలుపు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారంలో సీఐటీయూ, ఐఎన్టీయూసీ, టీఆర్ఎస్ కె.వి సంఘాల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం దగ్గర భారీ నిరసన, రాస్తారోకో చేయడం జరిగినది, డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు ఇవ్వడం జరిగింది, కార్మికులు పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, కే రాజయ్య, పి.లక్ష్మారెడ్డి, ఆనంద్ కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ మోడీని వచ్చే ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలని కార్మికులకు, ప్రజలకు పిలుపునిచ్చారు, మోడీ పాలన లో ధరలు ఆకాశం అంటినాయని, ధరలు ఏమాత్రం తగ్గడం లేదని అన్నారు. సామాన్యుల బాధలు మోడీకి పట్టవని అన్నారు, దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరుగుతుందని, ఆత్మహత్యలు బాగా పెరిగాయని, ప్రభుత్వ రంగాన్ని మొత్తం ధ్వంసం చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. మోడీ కార్మికులకు, ప్రజలకు అనుకూలంగా లేరని పెట్టుబడుదారులకే అనుకూలంగా ఉన్నారని ఘాటుగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు సురేందర్ రెడ్డి, ముత్యాలు, భాస్కర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సునీత, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



పాపన్నపేట మేజర్ న్యూస్: నాగ్సన్ పల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులే టీచర్లు గా వ్యవహరించి స్వయం పరిపాల దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా భూదయ్య,జిల్లా విద్యాధికారిగా పరమేశ్వర్ గౌడ్, కలెక్టర్ గా అశ్విని, డిప్యూటీ కలెక్టర్ గా రేవతి ,మండల విద్యాధికారిగా ఆదిత్య వర్ధన్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు రామ్ కిషన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అశోక్ కుమార్ , నర్సింలు,బాల నరసయ్య బాలరాజు, బాబర్, రేఖ లు పర్యవేక్షించారు.

# సీ.సీ రోడ్డు పనులు ప్రారంభం



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని గాగిలాపూర్ గ్రామంలో పెద్దమ్మ దేవాలయ ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 5 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి ముదిరాజ్ సంఘ సభ్యులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అన్నాడి సత్యనారాయణ,ఎంపీటీసీ కొమిరే మల్లేశం,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పులి కృష్ణ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య,నియోజకవర్గ యూత్ సెక్రెటరీ చెన్నారెడ్డి,నాయకులు మాచం శ్రీనివాస్,శంకర్,ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రములోని మోడల్ స్కూల్‌ని పరిశీలించిన..



**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి..**

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్ : మిరుదొడ్డి మండలం లోని మోడల్ స్కూల్ ని పరిశీలించి మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు హర్షద్, అల్వాల గ్రామం మాజీ సర్పంచ్ కిష్టయ్య, రాంపూర్ మాజీ సర్పంచ్ కాశం బోయిన భాస్కర్, మల్లుపల్లి యూత్ మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జహంగీర్,పుదురి మహేష్,అందే ఎల్లం, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 24వ తేదీన సంగారెడ్డి పట్టణానికి విచ్చేయనున్న బీజేపీ బస్సు యాత్రను విజయవంతం చేయండి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : రాబోయే లోక్‌సభ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభించే బస్సు యాత్ర విజయవంతం కోసం యాత్ర విధివిధానాల చర్చ సమావేశం క్లస్టర్ పరిధిలో జరుపుటకు పార్టీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యాత్ర క్లస్టర్ ప్రముఖ్ శ్రీ దుగ్యాల జీ. ప్రేమేందర్ రెడ్డి గారు పాల్గొన్నారు. క్లస్టర్ పరిధి లోని సంబంధిత ప్రతినిధులు హాజరు అయ్యారు. అదేవిధంగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి గారు, సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజుగారు, మెదక్ పార్లమెంట్ సభ్యులు కోవూరి సంగమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణికరావు, రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్, పదాధికారి రాజు గౌడ్, హన్మంత్ రెడ్డి, కౌన్సిలర్స్ మందుల నాగరాజు, కసిని వాసు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పవన్, రాకేష్ ఠాకూర్,సందీప్ గౌడ్, సదందా చారీ, పాపయ్యా మీనా గౌడ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# మోడీని ఇంటికి పంపే విధంగా ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉంది

**– సిఐటియు రాష్ట్ర నాయకులు– జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎండి సర్దార్**



రేగోడు సూర్య -మేజర్ న్యూస్- వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ప్రధాని మోడీని ఇంటికి పంపే విధంగా ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందనిసిఐటియు రాష్ట్ర నాయకులు- జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎండి సర్దార్ అన్నారు. మండల కేంద్రమైన రేగోడులో శుక్రవారం దేశవ్యాప్త గ్రామీణ బంద్ మరియు సమ్మెలో భాగంగా బస్టాండ్ లోని గాంధీ చౌక్ వద్ద ధర్నా చేపట్టి వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలు సామాన్య ప్రజల పాలిట శాపంగా మారాయని, బడా పెద్ద పెద్ద పెట్టుబడిదారులకు ఈ ప్రభుత్వ విధానాలు అనుకులంగా ఉన్నాయని, వచ్చే లోక్ సభ ఎన్నికల్లో మోడీని, ఇంటికి పంపే విధంగా ఉద్యమాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమనికి మద్దతుగా సుమారుగా 100 మంది రైతులు,వివిధ సంఘాల యూనియన్ నాయకులు, సిఐటియు మండల కార్యదర్శి డి. హనుమంతు, ఆటో యూనియన్ మండల నాయకులు ఈడిగి. రామా గౌడ్, శివరాజ్,సాయిలు, అంగన్వాడిలు మంజుల, పద్మ, భూమమ్మ, కళావతి, ఆశా వర్కర్లలు ప్రభావతి, మంజుల, రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం తహశీల్దార్ బిక్షపతి బాధ్యతలు

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల రెవెన్యూ అధికారిగా యం.బిక్షపతి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.గతంలో తహశీల్దార్ గా పనిచేసిన రవికుమార్ యాదాద్రి భువనగిరి కి వెళ్లగా ఆన్ ట్రాన్స్ఫర్ లో భాగంగా బిక్షపతి జిన్నారం వచ్చిన సంగతి విధితమే. ఈ సందర్భంగా నూతన ఎమ్మార్వో బిక్షపతి మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సంస్థల పరిష్కారానికి అందరి సహకారంతో తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ కి ఆయన కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




అందోల్ మేజర్ న్యూస్ : అందోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయా ఉపాధ్యాయ బాధ్యతలను నిర్వహించగా ప్రాథమికోన్నత, హైస్కూల్ విద్యార్థులను రెండు విభాగాలుగా విభజించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా చక్కటి వేషధారణలో పాఠశాలకు హాజరై విద్యార్థులకు బోధించారు. కలెక్టర్‌గా ప్రియాంక పాఠశాలకు వాహనంలో రావడం ఎంతగానో ఆకట్టుకుంది. డిఇఓ గా అస్మినా బేగం,డిప్యూటీ ఇవోగా యశ్వంత్, యంఇఓ గా శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా నాజ్లిన్ బేగం వ్యవహరించారు. పిఇటీలుగా శివకుమార్, అభినయ్, యశ్వంత్, నీరజలు వ్యవహరించగా, ఎన్ సిసి అధికారిగా నిఖిల్ కేడేట్లకు పెరేడ్ నిర్వహించడం విశేషం. తరగతి గదిలో పాఠాలు బోధించుటలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వి.దేవిదాస్ గారు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎ.మాణయ్య, కె.రమేశ్,అబ్దుల్ అజీమ్, వి.బి.శ్రీనివాస్, వి.సాయిలు, యం.కొండల్, నవీన, గీతాకుమారి, సరిత, శ్రీదేవి పాల్గొన్నారు.

# పేట నూతన మున్సిపల్ కమిషనర్‌గా ఉమా బాధ్యతలు స్వీకరణ



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: సదాశివపేట మున్సిపల్ కమిషనర్ గా శుక్రవారం నాడు ఉమా బాధ్యతలు స్వీకరించారు ఇంతకుముందు పనిచేసిన శ్రీనివాస్ రెడ్డి గారు బదిలీపై జహీరాబాద్ కు వెళ్లారు ఆయన స్థానంలో ఉమా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజనీర్ మేనేజర్ ఇతర సిబ్బంది కమిషనర్ ఉమా కి ఘన స్వాగతం పలికారు.

# కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మదాసు రాములు గౌడ్




రాయపోల్ మేజర్ న్యూస్: టీపీసీసీ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడిగా రాయపోల్ మండల పరిధిలోని తిమ్మకపల్లి గ్రామానికి చెందిన మాదసు రాములు గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం గాంధీభవన్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ పదవీ అప్పజెప్పినందుకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తోనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు . పది సంవత్సరాల టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పాలనలో పేద ప్రజలకు ఒరగపెట్టిదేమి లేదని గ్రహించి ఇటీవల తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక విజయమన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసిందన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తన ఎంపిక కు సహకరించిన డిసిసి అధ్యక్షులు తూంకుంటా నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అద్యక్షులు హనుమండ్లకాడి కిష్టారెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు .

# సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న : కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం డివిజన్ కాచిరెడ్డిపల్లి హాల్ లో జరిగిన సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి వేడుకల్లో పాల్గొన్న భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి . మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ ఒక సంఘసంస్కర్త, బంజారాల ఆరాధ్యదైవం, ప్రకృతి ప్రేమికుడు, ఆధ్యాత్మిక గురువు, బంజారాల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షకుడు, సమాజ శ్రేయస్సు కోసం వారు చూపించిన మార్గం ఆదర్శనీయమని తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించించి వారిని ఘనంగా గౌరవించుకున్నామని వారు గుర్తు చేశారు.అనంతరం బంజారా సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎం.ఈ.ఓ రాథోడ్,బి.అర్.ఎస్ సీనియర్ నాయకులు మధుసూధన్ రెడ్డి,రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,జెడ్పీటీసీ సుప్రజ వెంకట్ రెడ్డి,పటాన్చెరువు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ విజయ్,అర్.సి.పురం మాజీ ఎం.పి.పి యాదగిరి యాదవ్,సర్కిల్ అధ్యక్షులు పరమేష యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన గ్రామ నాయకులు



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ.సంజీవరెడ్డి ఆదేశాల మేరకు ఎన్ఆర్ఇజిఎస్ క్రింద10 లక్షల రూపాయలను సిసి రోడ్డు ల పనులను శుక్రవారం ప్రారంభించిన గ్రామ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారి చొరవతో బాచేపల్లి అభివృద్ధి దిశగా పయనిస్తోంది అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ రమేష్ ప్రవీణ్ గౌడ్ సంగేపు దుర్గారెడ్డి సుదర్శన్ చరణ్ గౌడ్ పుట్టి సంగయ్య చాకలి సాయిలు ఎస్టీ సెల్ అధ్యక్షులు శీను నాయక్ శివకుమార్ రమేష్ సీమన్ తదితరులు పాల్గొన్నారు

# బస్తీ దర్శన్ కార్యక్రమం





రామచంద్రాపురం మేజర్ న్యూస్ : శ్రీనివాస్ నగర్ కాలనీ 7వ బ్లాక్ లో బస్తి దర్శన్ కార్యక్రమం నిర్వహించిన కార్పొరేటర్ పుష్పనగేష్ .బస్తి లో ఉన్న అన్ని సమస్యలు దశలవారీగా పరిష్కరించినందుకు ఎంతగానో కృతజ్ఞత అభిమానం చూపించిన స్థానికులు.అలాగే బస్తీలో కుక్కల బెడద ఎక్కువ అవుతుంది అని ప్రజలకు తిరగడానికి చాల ఇబ్బంది అవుతుంది అని,అలాగే విచ్చల విడిగా రోడ్ల మీద వాహనాలు పార్కింగ్ పెడుతున్నారు అని,అత్యవసర సమయంలో ఇబ్బంది కలుగుతుంది అని,అలాగే స్పీడ్ బ్రేకర్స్ కావాలి అని కోరగా సంబంధిత అధికారులతో చేర్చించి సమస్యలు అన్ని పరిష్కరించేవిదంగా చూస్తా అని హామీ ఇచ్చిన కార్పొరేటర్.వారితో కుశాంగుల దాస్,కావలి శ్రీరాములు, మల్లేష్,బాలయ్య,శ్రీను,ఖాజా,మోహన్ తదితరులు.

# కమిషనర్ సంగారెడ్డి కలిసిన డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు



రామచంద్రపురం మేజర్ న్యూస్ : తెల్లాపూర్ మున్సిపాలిటీ నూతన కమిష్నర్ సంగారెడ్డి మర్యాద పూర్వకంగా బి డి ఎల్ అపార్ట్మెంట్ సభ్యులు మరియు ఉస్మాన్ నగర్ నాయకులతో కమిషనర్ సంగారెడ్డి కలిసిన డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# 20న ఇందిరా పార్కులో ఆదివాసీల మహా ధర్నా

## ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నేతల



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కొమరం భీమ్ కాలనీ ఆదివాసీల ఇంటి స్థలాలకు పట్టాలు మరియు నీళ్లు, కరెంటు, విద్య ,వైద్యం ,రోడ్డు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఫిబ్రవరి 20న ఇందిరా పార్కులో తాము తలపెట్టిన మహా ధర్నాకి ఆదివాసీలు వేలాదిగా తరలి రావాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో తుడుం దెబ్బ నేతలతో కలిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్, ప్రధాన కార్యదర్శి మనోజ్ లు మహా ధర్నా పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ... అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మావల మండలం ,బట్టి సావర్ గ్రామంలోని సర్వేనెంబర్ 72/202 72/23లలో 460 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదని అన్నారు. ఈ భూమిలో 2043 మంది నిరుపేద ఆదివాసీలకు జీవో నెంబర్ 58 ప్రకారం ఇంటి స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలని తెలిపారు. ఈ భూమిని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు రెవిన్యూ అధికారులు ,రాజకీయ నాయకులతో కుమ్మక్కై లేఔట్లు వేసి వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. మరణించిన సర్పంచ్ గంగన్న పేరుతో తప్పుడు పత్రాలు సృష్టించి కోట్లలో వ్యాపారం చేస్తున్నారని ఆవేదన చెందారు. ఈ భూమిలో తాము 2007 నుంచి 2013 వరకు గుడిసెలు వేసుకొని నివసిస్తుండగా, తమపై ఆనాటి ప్రభుత్వ పెద్దలు దౌర్జన్యాలకు పాల్పడి తమ ఇండ్లను కూల్చివేశారు అని తెలిపారు. నాటి నుంచి తాము అద్దె ఇంట్లో ఉంటున్నామని చెప్పారు. తమ భూములకై 2023 అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ నుండి హైదరాబాద్ ప్రగతి భవన్ వరకు పాదయాత్రకు పిలుపునిచ్చామని అన్నారు. ఈ నేపథ్యంలో తమను ఆర్మూరు వద్ద పోలీసులు అరెస్టు చేసి బస్సుల్లో ఎక్కించుకొని అదిలాబాద్ జిల్లా కేంద్ర శివారులో వదిలేసి వెళ్లిపోయారని అన్నారు. ఈ ఘటనతో వేలాదిగా తరలివచ్చిన ఆదివాసీలు అదిలాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందర ధర్నా చేయగా అడిషనల్ కలెక్టర్ వచ్చి తమను ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ వద్దకు తీసుకెళ్లి మాట్లాడించారని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి తమ డిమాండ్లను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన నేటికీ పరిష్కారం కాలేదని వాపోయారు. కనుక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించుకొని తమ ఇంటి స్థలాలను తమకు ఇవ్వడంతో పాటు వాటికి నీళ్లు, కరెంటు, విద్యా ,వైద్యం, రోడ్డు సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇండ్లు నిర్మించుకొనుటకు రూ 5 లక్షల నగదును కూడా మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. లేకుంటే త్వరలో ఆదివాసీలను కలుపుకొని తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో అది లాబాద్ జిల్లా అధ్యక్షులు పుర్క బాబురావు ,అదిలాబాద్ మండల అధ్యక్షులు కేశవ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ భీమ్రావు, దినేష్ ,రమేష్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవుల పైన దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### క్రిస్టియన్ డెమొక్రటిక్ మూమెంట్ నేతల డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రంగారెడ్డి జిల్లా జన్వాడ గ్రామంలో మెథడిస్ట్ చర్చి సంఘ సభ్యులైన దళిత క్రైస్తవుల పైన దాడి చేసిన మాజీ సర్పంచ్ మరియు ఆర్ఎస్ఎస్ సభ్యులను కఠినంగా శిక్షించాలని క్రిస్టియన్ డెమొక్రటిక్ మూమెంట్ ఫౌండర్ ప్రెసిడెంట్ పిఏ మెల్కీ సెదక్ డిమాండ్ చేశారు. శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో సంఘ సభ్యులతో కలిసి వారు మాట్లాడారు... ముందస్తు ప్రణాళిక ప్రకారమే జన్వాడ గ్రామ సర్పంచ్ దళిత క్రైస్తవుల పైన దాడి చేశాడని అన్నారు. ఈ దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని వెల్లడించారు. మెథడిస్ట్ చర్చ్ ను ఆనుకొని రోడ్డు వేయొద్దని, పాత పద్ధతిలోనే సిసి రోడ్డు వేయాలని క్రైస్తవ సోదరులు సర్పంచ్ కు విజ్ఞప్తి చేశారని అన్నారు. కానీ దురుద్దేశం కలిగిన గ్రామ సర్పంచ్ ఆర్ఎస్ఎస్ సభ్యులను కలుపుకొని పథకం ప్రకారం దాడి చేశారని వాపోయారు. స్త్రీలు, పిల్లలు, పెద్దలు ,యవ్వనస్తులు అని చూడకుండా కర్రలు, ఇనప రాడ్లు, రాళ్లతో వందల సంఖ్యలో ఉన్న తన అనుచరులతో జైశ్రీరామ్ అంటూ దాడి చేశారని పేర్కొన్నారు. చర్చ్ ను విధ్వంసం చేయటమే కాకుండా సిలువ గుర్తును కూడా ధ్వంసం చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ముగ్గురు వ్యక్తులు సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా మిగిలిన పదిమంది ఇంటి వద్దనే చికిత్స పొందుతున్నారని వివరించారు. తాము గ్రామాన్ని సందర్శించి క్రైస్తవ సోదరులకు ధైర్యం చెబుదామంటే పోలీస్ అధికారులు సదరు గ్రామములోనికి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని వెల్లడించారు. కనుక ఈ ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి, డిజిపిల ను కలిసి వినతి పత్రం ఇస్తామని తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై డీజీపీ కఠిన చర్యలు తీసుకొని దళిత క్రైస్తవులకు రక్షణ కల్పించాలని పిఏ మేల్కీ సేదెక్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ రెవరెండ్ రెనాల్ట్ వెస్లీ,ఆర్గనైజర్ ఆల్బర్ట్ కురేసి ,ప్రేమ్ కుమార్, సురేష్ పాల్గొన్నారు.

## 'మంతెన'కు అరుదైన గౌరవం..



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ :

వరల్డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పీస్ ఇండియా కోఆర్డినేటర్గా డా.మంతెన దామోదరాచారిని నియమించారు. అనువాదకుడు,కవి,ఇంగ్లీష్భాషా పండితుడు మంతెన దామోదరాచారిని వరల్డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా కోఆర్డినేటర్గా నియమించింది. వరల్డ్ ఐకాన్ ఆఫ్పీస్ అవార్డు 2018న ఈ సంస్థ చే మంతెన అవార్డును పొందారు. తెలంగాణపోయిట్రీఫోరం వ్యవస్థాపక ఛైర్మన్గా డా.మంతెన దామోదరాచారి ఆంగ్ల సాహిత్యవ్యాప్తికి విశేష కృషిచేస్తున్నారు. ఈమేరకు డా.మంతెన ఓ ప్రకటనలో తెలుపుతూ హర్షం వ్యక్తం చేసారు.

## కూకట్పల్లి ఏసీపీగా శ్రీనివాసరావు నియమించడం హర్షదాయకం దరువు అంజన్న



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి ఏసీపీగా శ్రీనివాసరావు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగాకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఓయూ జేఏసీ చైర్మన్ దరువు అంజన్న. ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దరువు అంజన్న మాట్లాడుతూ గత 13 సంవత్సరాల క్రితం శ్రీనివాసరావు ఇక్కడ సీఐ పని చేశారని ఆ సమయంలో పేదల పక్షాన నిలిచి వారికి రక్షణ కల్పించాడని ప్రత్యర్థుల గుండెల్లో దడ పుట్టించాడని అన్నారు. శ్రీనివాసరావు ప్రజల మనిషని కొనియాడారు అటువంటి మహోన్నత వ్యక్తి మన ప్రాంతానికి ఏసీపిగా రావడం హర్శించదగ్గ విషయమని అన్నారు.

## అష్టలక్ష్మి దేవాలయంలో ఘనంగా రథసప్తమి వేడుకలు



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: రథ సప్తమి సప్తమి వేడుకలు ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవార్లను దర్శించుకొని, అష్టలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలో పాల్గొన్న మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం నిర్వాహకులు వారిని సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఏనుగు జంగారెడ్డి, రెడ్డి పున్న గణేష్ నేత, బండి మధుసూదన్ రావు, దేవాలయం చైర్మన్ సోమ సురేష్, జనరల్ సెక్రెటరీ గంప జగన్, ట్రెజరర్ ఐయిత అంజయ్య, నాయకులు తలాటి రమేశ్ నేత, బొడ్డుపల్లి మహేందర్, పందుల వెంకటేష్ గౌడ్, ఎన్ఎస్ యుఐ శివ, పవన్, రోహిత్, విప్లవ రెడ్డి, సంతోష్, నగేష్, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.



కూకట్ పల్లి నూతన ఏసీపిగా కే శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శక్తిపురం ప్రశాంతినగర్ పారిశ్రామిక వాడ సంఘ సభ్యులు శీరం జగ్గారావు, బండి.మధుసూదనరెడ్డి, మహదేవయ్య, ఆకృాఎతి శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, ఆంజనేయులు, సంతోష్ రెడ్డి, మల్లారెడ్డి లు ఏసేపిని మర్యాదపూర్వకం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.




కూకట్ పల్లి నూతనంగా ఎసిపి గా శ్రీనివాస్ రావు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్భంగా నవ తెలంగాణ విద్యార్థి శక్తి రాష్ట్ర అధ్యక్షులు ఈ.పవన్ కుమార్ ఏసిపిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి 100 నోట్ బుక్ లు , 100 పెన్ లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి . సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి ఏసీపి గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రావు కు కెపిహెచ్బి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు, ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు మగుద్దమ్ , బచ్చు నాగమల్లేశ్వరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి ఏసీపీగా కే శ్రీనివాసరావు నూతనంగా బాధితులు చేపట్టారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు ముస్తఫా ఆధ్వర్యంలో ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



కూకట్ పల్లి ఏసీపీ గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన ఏసిపి శ్రీనివాస రావు ని కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎస్ స్సి విభాగ అధ్యక్షులు బొట్టు విష్ణు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు

# ఉత్సాహ పుణ్యక్షేత్రం పంచ వట్టి దర్శించుకున్న మండల బి ఆర్ఎస్ యూత్ అధ్యక్షులు అంజి

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు అంజి ముదిరాజ్ శ్రీ సరస్వతి దేవస్థానం పంచ వంటి శుక్రవారం నాడు దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల ప్రజలు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆ సరస్వతిని వేడుకున్నారు. ఈయొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాండు, మరియు టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు అంజి ముదిరాజ్ పెను గన్ రిపోర్టర్ ఆనంద్, జనం న్యూస్ రిపోర్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన రైస్ మిల్లును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పెద్ద శంకరంపేట్ గ్రామానికి చెందిన సంతోష్ నిజాంపేట్ మండల్ గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మి గణపతి రైస్ మిల్లును శుక్రవారం ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కుమార్తె శ్రేయ రెడ్డి ఎంపీపీ జంగం శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు మురళి పంతులు బిఆర్ఎస్ నాయకులు వేణు గౌడ్ భాను శంకరయ్య కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

-పలు శాఖల అధికారులు సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు. -నివేదికలు చదవగానే సభ నుండి వెళ్లిపోయిన అధికారులు.
-తీరు మారకపోతే చర్యలు తీసుకుంటాం ఎంపీపీ అనిత శ్రీనివాస్, ఎంపీడీవో బాలయ్య.



రాయపోల్, మేజర్ న్యూస్; మండల స్థాయి సర్వసభ్య సమావేశం ద్వారా గ్రామాలలో ఉండే సమస్యలు పరిష్కారం అవుతాయని గ్రామాలకు రావలసిన నిధులు మంజూరు గురించి ప్రభుత్వానికి పై అధికారులకు తెలియజేసే ఉద్దేశంతో ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల సర్వసభ్య సాధన సమావేశం నిర్వహిస్తారు. శుక్రవారం రాయపోల్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పూర్తిస్థాయిలో పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమావేశానికి హాజరు కాలేదు. వచ్చిందే తక్కువ మంది ప్రజాప్రతినిధులు, అధికారులు శాఖల వారీగా నివేదికలు సభా దృష్టికి తీసుకువచ్చి అధ్యక్షురాలు అనుమతి లేకుండానే వారి నివేదిక అయిపోగానే అధికారులు వెళ్లిపోవడం గమనార్హం. సమావేశానికి వచ్చిన పంచాయతీ కార్యదర్శులు మధ్య మధ్యలోనే సమావేశం నుంచి తరచూ బయటకు వెళ్ళిపోతున్నారు. గమనించిన ఎంపీడీవో ఇది సరైన పద్ధతి కాదు సమావేశం ముగిసే వరకు ఎవరు బయటకు వెళ్ళవద్దని హెచ్చరించారు. సమావేశంలో ఉన్న ప్రజాప్రతినిధులు గ్రామాలలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. జెడ్పిటిసి యాదగిరి మాట్లాడుతూ మండలంలో జరిగే అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులకు సమాచారం లేకుండానే నిర్వహిస్తున్నారని గతంలో ఇలాంటి పరిస్థితి లేదని ప్రభుత్వాలు మారగానే గ్రామాలలో ప్రజాప్రతినిధులు మారలేదని సర్పంచ్ల పదవీకాలం ముగిసినప్పటికీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు పదవిలో కొనసాగుతున్నారని వారికి కచ్చితంగా సమాచారం ఇవ్వాలన్నారు.మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చిందని దాని గురించి గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులైన వారందరికీ ఉచిత విద్యుత్ అందేలా చూడాలని, విద్యుత్ అధికారులకు సూచించారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు మండల పరిధిలో బెల్ట్ షాపుల ద్వారా విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నారని అలాంటి షాపులపై చర్యలు తీసుకోవాలని ప్రతి సమావేశంలో సభా దృష్టికి తీసుకువచ్చినప్పటికీ పరిష్కారం కావడంలేదని.మద్యం, కల్లు దుకాణాలపై ఫిర్యాదు చేసిన వ్యక్తుల సమాచారం గోప్యంగా ఉంచకుండా సదరు దుకాణాల యజమానులకు తెలియజేయడం వలన ఫిర్యాదు చేయడానికి కూడా ఎవరు ముందుకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని శాఖల అధికారులు సమావేశంలో పాల్గొనకపోవడంతో అనేక సమస్యలను సమావేశ దృష్టికి తీసుకురాలేకపోయారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుందని సమస్యలు పరిష్కరించడానికి అందరూ సహకరించాలన్నారు.అనంతరం ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తేనే గ్రామాలలో సమస్యలు పరిష్కారం అవుతాయని అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా పనిచేస్తేనే గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం సాధ్యమవుతుందన్నారు. వచ్చేది ఎండాకాలం కాబట్టి ముఖ్యంగా విద్యుత్, నీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని,మండల అభివృద్ధికి అందరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి,ఎంపీడీవో బాలయ్య, తహసిల్దార్ దివ్య, వైద్యాధికారి డాక్టర్ మహారాజ్, కో ఆప్షన్ పర్వేజ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా, మండల విద్యాశాఖ అధికారి నర్సవ్వ, ఎంపీటీసీలు లక్ష్మి,వెంకటయ్య, ఎంపీటీ లక్ష్మీనారాయణ,సీనియర్ అసిస్టెంట్ ముత్తాలిఫ్, ఏపీవో రాములు,వివిధ శాఖల అధికారులు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయంపాలన



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ రామోజీపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయంపాలన దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. శివ, ప్రశాంత్, విశాల్, పూజ, అమూల్య, దీపిక తదితరులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమాన్ని కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు సుభాష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోజ్యానాయక్ ఇతర సిబ్బంది పర్యవేక్షించా.

# రాయపోల్ మండలంలోని పాఠశాలను అకస్మాతిక తనిఖీ

-సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి.
-వార్షిక ఫలితాల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి.




రాయపోల్, మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లాలో అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వార్షిక ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు కృషి చేయాలని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం రాయపోల్ మండల పరిధిలోని మంతూర్, రాయపోల్ ప్రాథమిక పాఠశాలలు, అనాజిపూర్,రాయపోల్, రాంసాగర్, రామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మరియు కేజీబీవీ పాఠశాలను జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల తనిఖీల్లో భాగంగా పదవ తరగతి విద్యార్థుల ప్రగతిని పరిశీలించడం జరిగిందన్నారు.విద్యార్థులు ప్రణాళిక ప్రకారం బాగా చదివి ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని సూచించడం జరిగిందన్నారు. అన్ని పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రణాళికలు రూపొందించుకొని పాఠశాలలో అమలు చేయాలన్నారు. అలాగే మధ్యాహ్న భోజనం పరిశీలించడం జరిగిందని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.ఈ సంవత్సరంలో సిద్దిపేట జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. వార్షిక పరీక్షల సమయం దగ్గర పడుతోంది విద్యార్థులందరూ సబ్జెక్టుల వారీగా ప్రణాళిక ప్రకారం సమయపాలన కేటాయించుకుని చదువుకోవాలన్నారు.సమయం చాలా విలువైనదని గడిచిన కాలం తిరిగి రాదని సమయాన్ని వృధా చేయకుండా అన్ని సబ్జెక్టులు పూర్తిస్థాయిలో చదవాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల అభ్యసనం పై జాగ్రత్తగా వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నర్సమ్మ, మండల నోడల్ ఆఫీసర్ సత్యనారాయణ, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, సిఆర్పిలు కుమారస్వామి, స్వామి, ఎల్ల గౌడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

